బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

గత ఏడాది నవంబర్ నుండి జరగాల్సిన వేతన సవరణ, ఖాళీల భర్తీ, పెన్షన్ అప్డేషన్, సిపిఎస్ రద్దు, తదితర సమస్యల పరిష్కారం కోసం బ్యాంకు ఉద్యోగులు చేస్తున్న రెండు రోజుల సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో తెలిపారు. మోడీ ప్రభుత్వ విధానాల కారణంగా ఉద్యోగులకు కష్టాలు పెరిగాయని విమర్శించారు. బ్యాంకు ఉద్యోగులు ఐక్యంగా వేతన సవరణ కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణకు మోడీ ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని, నాలుగైదు బ్యాంకులు మాత్రమే ప్రభుత్వ మైనారిటీ షేర్లతో మిగులుతాయని అన్నారు. ప్రైవేటీకరణను ఎదుర్కొనకపోతే, అన్నిరకాల భద్రతను ఉద్యోగులు, ప్రజలు కోల్పోతారని తెలిపారు. కార్మిక హక్కులు హరించే లేబర్ కోడ్‌లను, ప్రజలను విభజించి పాలించే మోడీ ప్రభుత్వ విధానాల పట్ల అప్రమత్తంగా మెలగాలని, సెంట్రల్ లేబర్ కమిషనర్ వద్ద జరుగుతున్న సమావేశాలలో ప్రభుత్వం సమ్మెలను పదే పదే వాయిదా వేయిస్తూ తాత్సార వైఖరి ప్రదర్శిస్తోందన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే పోరుబాట మినహా మరో మార్గం లేదన్నారు.

తిరుపతి పోలీసు పెరేడ్ మైదానంలో

టిటిడి పరిపాలనా భవనంలో...

స్టాళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్

త్రివర్ణ పతాక రెపరెపలు

శాంతిపురంలో స్కూల్లో విద్యార్థికి 'ప్రజాశక్తి' ప్రోత్సాహకాన్ని అందిస్తున్న పల్లిపట్టు నాగరాజు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతిలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రైవేట్ విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, వివిధ పార్టీల కార్యాలయాలు, ప్రజాసంఘాల కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి నివాళులర్పించారు.

తిరుపతి పోలీసు పెరేడ్ మైదానంలో

తిరుపతి పోలీసు పెరేడ్ మైదానంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిలుగా జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి, కలెక్టర్ కె. వెంకటరమణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగము 1950, జనవరి 26 నుండి అమలులోకి వచ్చినందువలన ప్రతి సంవత్సరం జనవరి 26 న గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల కాలంలో రూపొందించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్షకు, ఆశయాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం సమిష్టి కషితో నీతి, నిజాయతితో తిరుపతి జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలని ఆకాంక్షించారు. జిల్లాల పునర్విభజన ద్వారా రాష్ట్ర చరిత్రలో ఒక నవ శకం అవతరించిందని, మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో వినూత్నమైన ఆదర్శనీయమైన సంక్షేమ అభివద్ధి పథకాలను తిరుపతి జిల్లాలో అందరి సహకారంతో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం సాంస్కతిక కార్యక్రమాలు , వివిధ శాఖలకు సంబంధించిన శకటాలు, దిశా పోలీస్ వాహనాలు, డాగ్ స్క్వాడ్ విన్యాసాలతో పాటు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన అన్ని ప్రభుత్వ శాఖల అధికార సిబ్బందికి ప్రశంసా పత్రాలను కలెక్టర్, ఎస్పిలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జే.సి. బాలాజి, అదనపు ఎస్పి లు అడ్మిన్ వెంకటరావు , కులశేఖర్ , క్రైమ్ విమలా కుమారి, ఎఆర్ లక్ష్మీనారాయణ రెడ్డి, డిఎస్పి లు ఎస్బి సురేంద్ర రెడ్డి , వెస్ట్ నరసప్ప , దిశా రామరాజు , ఎఆర్ నంద కిషోర్ , రవీంద్ర రెడ్డి హెూం గార్డ్స్ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు

టీటీడీ పరిపాలనా భవనంలో...

తిరుపతి టీటీడీ పరిపాలనా భవనంలో భారత గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కార్యాలయం ప్రాంగణంలోని పరేడ్ మైదానంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా టీటీడీ భద్రతా సిబ్బంది చేసిన కవాతు ఆకట్టుకుంది. ఎవిఎస్‌వో విశ్వనాథం పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. అనంతరం టిటిడి ఈవో ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ తరువాత విధుల్లో ఉత్తమసేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 32 మంది అధికారులకు, 237 మంది ఉద్యోగులకు, ఎస్విబిసిలో 5 మంది ఉద్యోగులకు ఐదు గ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రం అందజేశారు.

ప్రత్యేక ఆకర్షణగా టిటిడి జాగిలాల ప్రదర్శన :

టీటీడీ నిఘా, భద్రత విభాగం ఆధ్వర్యంలో జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డాగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన జరిగింది. విరాట్, శింబా, ఇందు, హంటర్, వర్ష, బ్యూటీ అనే జాగిలాలు పాల్గొన్నాయి. ఇందులో గ్రూప్ డ్రిల్, పేలుడు పదార్థాలను, మాదకద్రవ్యాలను గుర్తించడం, సైలెంట్ డ్రిల్, వస్తువులను జాగ్రత్తగా కాపాడడం, పారిపోతున్న సంఘ విద్రోహులను గుర్తించి నిలువరించడం తదితర ప్రదర్శనలను జాగిలాలు ఇచ్చాయి.

ఆకట్టుకున్న సాంస్కతిక కార్యక్రమాలు

సాంస్కతిక కార్యక్రమాల్లో భాగంగా ఎస్వీ సంగీత, నత్య కళాశాల విద్యార్థినులు "సుమనస వందిత.....", " జన జాగత నవ భారత నవోదయం...", "తిరువీధులలో మెరసే దేవదేవుడు....." తదితర దేశభక్తి గీతాలకు చక్కటి నత్యం ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు వి.కష్ణవేణి, వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, డిఎల్ఓ రెడ్డప్పరెడ్డి, సిఇ నాగేశ్వరరావు, ఎఫ్ఎ అండ్ సిఎఓ బాలాజి, అదనపు సివిఎస్వో శివ కుమార్ రెడ్డి, ఎస్వీబీసీ సిఈవో షణ్ముఖ కుమార్ పాల్గొన్నారు.

ఎపిఎస్పిడిసిఎల్‌లో...దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎపిఎస్ పిడిసిఎల్)లో గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ కార్యక్రమం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ అనంతరం సంస్థ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్ఆర్ డి) ఎన్ వి ఎస్ సుబ్బరాజు ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీల విద్యుదీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. గత యేడాది సంస్థ పరిధిలో 67,729 వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేశామని, రైతులకు పగటిపూట 9 గంటల నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు. వినియోగదారులకు మరింత మెరుగైన, సత్వర సేవలను అందిచేందుకు వీలుగా ఎపిఎస్ పిడిసిఎల్ కాల్ సెంటర్లో రోబో టెక్నాలజీని వినియోగిస్తున్నామని తెలిపారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన నత్య ప్రదర్శనలు విశేషంగా అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్. వరకుమార్, వి. సురేష్, వై. లక్ష్మీ నరసయ్య, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, డి.వి. చలపతి, కె. గురవయ్య, జాయింట్ సెక్రటరీ ఎ. రాధాజయశ్రీ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. లావణ్య లక్ష్మి, ఓఎస్డి ఎన్. శ్రీనివాసులు పాల్గొన్నారు. ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను సంస్థ డైరెక్టర్ ఎన్ఎస్ సుబ్బరాజు చేతులమీదుగా ప్రదానం చేశారు. సంస్థ పరిధిలో బెస్ట్ సర్కిల్ కర్నూలు సర్కిల్ అధికారులు ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందుకున్నారు.

షార్‌లో ఘనంగా రిపబ్లిక్ డే

సూళ్లూరుపేట : భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు చెందిన శ్రీహరికోటలో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. షార్ లోని స్పేస్ సెంట్రల్ స్కూల్ గ్రౌండ్ లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో ముందుగా షార్ డైరెక్టర్ రాజరాజన్ ఆర్ముగం చేతులు మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజరాజన్ మాట్లాడుతూ ఇస్రో ఈ ఏడాది సరికొత్త సవాళ్లతో ముందుకు పోతుందని, ఈ ఏడాది చివరిలోగా 10 నుండి 11 రాకెట్ ప్రయోగాలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో షార్ కమాండెంట్ రేఖ నంబియార్, షార్ గ్రూప్ మేనేజర్ గోపి కష్ణ పాల్గొన్నారు.

శ్రీవారి ఆశీస్సులు తీసుకుంటున్న నారా లోకేష్

తాత, తండ్రి స్ఫూర్తితో...

నేడే కుప్పంలో లోకేష్ 'తొలి అడుగు'

11.03 నిమిషాలకు ముహూర్తం / సాయంత్రం 'యువగళం' బహిరంగసభ

ప్రజాశక్తి - చిత్తూరు ప్రతినిధి

కుప్పంలో హారతులు అందుకుంటూ...

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సందర్భంగా తాత ఎన్టీఆర్ చేపట్టిన యాత్ర, నవ్యాంధ్ర కోసం తండ్రి చంద్రబాబునాయుడు చేపట్టిన పాదయాత్ర స్ఫూర్తితో టిడిపి యువనేత నారా లోకేష్ 'యువగళం' పేరుతో పాదయాత్ర చేపట్టనున్నారు. శుక్రవారం ఉదయం 11.03 నిమిషాలకు తొలి అడుగు వేసేందుకు ముహూర్తం ఖరారు చేశారు. సాయంత్రం భారీ బహిరంగసభ జరగనుంది. తొలిరోజు దాదాపు 50వేల పైనే టిడిపి శ్రేణులు బహిరంగసభకు హాజరవుతారని అంచనా. అయితే అధికార పార్టీ ఏ విధంగా 'అడ్డు' పుల్లలు వేస్తుందనేది వేచి చూడాల్సిందే. ఇప్పటికే జీవో నంబర్ 1 తీసుకొచ్చి, 17 షరతులతో ఎస్పి పాదయాత్రకు అనుమతిని ఇచ్చారు. అయితే టిడిపి శ్రేణులు మాత్రం ఎన్ని ఆటంకాలు సృష్టించినా తమ నేత నారా లోకేష్ పాదయాత్ర సజావుగా శ్రీకాకుళం జిల్లా వరకూ సాగుతుందని అధికార పార్టీకి ధీటుగానే సమాధానం ఇస్తున్నారు. దీంతో కుప్పంలో నారా లోకేష్ పాదయాత్ర ఒకింత టెన్షన్ టెన్షన్‌గానే సాగనుంది.

రానున్న ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా నారా లోకేష్ పాదయాత్ర సాగనుంది. 'యువగళం' పేరుతో అధికార పార్టీ పాలనపై విమర్శలు చేస్తూ, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ దాదాపు 400 రోజుల పాటు యాత్ర చేపట్టనున్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని నివాసం నుంచి తల్లిదండ్రులు భువనేశ్వరి, నారా చంద్రబాబునాయుడు ఆశిస్సులు తీసుకుని బయల్దేరారు. కడప జిల్లాలో దర్గాను, తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం రాత్రికే లోకేష్ కుప్పం చేరుకున్నారు. ఆర్ అండ్ బి అతిథిగృహంలో బస చేశారు. కుప్పంలో శుక్రవారం వరదరాజుల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 11.03 గంటలకు పాదయాత్ర తొలి అడుగు వేయనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగసభలో పాల్గొని ప్రసంగిస్తారు. సభ అనంతరం కుప్పం ప్రభుత్వాసుపత్రి, శెట్టిపల్లి క్రాస్, బెగ్గిలిపల్లి క్రాస్ మీదుగా తొలిరోజు 8.5 కిలోమీటర్ల దూరం యాత్ర సాగేలా రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేశారు. మూడు రోజుల పాటు కుప్పం నియోజకవర్గంలోనే లోకేష్ పాదయాత్ర సాగనుంది. ప్రజలతో మమేకం అవుతూ, కార్యకర్తలను పలకరిస్తూ, సమస్యలు వింటూ, వినతులు స్వీకరిస్తూ పాదయాత్ర సాగనుంది.

తిరుపతిలో నారా లోకేష్‌కు చిత్రపటాన్ని అందిస్తున్న సుగుణమ్మ, నరసింహయాదవ్

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..!

జీవో నంబర్ 1ని తక్షణం రద్దు చేయాలి

తిరుపతిలో....

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం

'నిరసన ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు' అని, జీవో నంబర్ 1ని తక్షణం రద్దు చేయాలని వామపక్షాలు సంయుక్తంగా నిరసన తెలిపాయి. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న మోడీ సర్కారు తీరుపై ధ్వజమెత్తుతూ 'రాజ్యాంగాన్ని రక్షించుకుందాం' అంటూ ప్రతినబూనాయి.. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని 'మతపూరితమైన' పాలనలో 'రాజ్యాంగాన్ని కాపాడుకోవడం' తక్షణ కర్తవ్యమని వక్తలు అన్నారు. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ జగన్ తీసుకొచ్చిన చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహం ఎదుట సిపిఎం, సిపిఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసనలు, ప్రతిజ్ఞ జరిగింది.

తిరుపతిలో... అంబేద్కర్ విగ్రహం ఎదుట అఖిలపక్షం రాష్ట్ర సమితి పిలుపు మేరకు చీకటి జీవో 1ని రద్దు చేయాలని కోరుతూ నిరసన జరిగింది. సిపిఎం, సిపిఐ జిల్లా నాయకులు టి.సుబ్రమణ్యం, చిన్నం పెంచలయ్య, టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సదాశివం, కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి మాట్లాడుతూ నేడు గణతంత్ర దినోత్సవ వేడుకలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ దేశ పాలన ఎలా ఉండాలో భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఈ దేశానికి అందించారని, అయితే ఆ రాజ్యాంగాన్ని నేటి పాలకులు తుంగలో తొక్కి విచ్చలవిడిగా అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతూ దేశంలో నరేంద్రమోడీ, రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ఏకపక్ష పాలన చేస్తున్నాయని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలని, జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని తీసుకురావాలని చూడటం అత్యంత బాధాకరమన్నారు. జగన్ తీసుకొచ్చిన చీకటి జీవోపై హైకోర్టు సానుకూలంగా స్పందించి సస్పెన్షన్ ఆర్డర్ ఇచ్చానా జగన్మోహన్‌రెడ్డి నేటికీ మొండిగానే వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయచంద్ర, సాయిలక్ష్మి, వేణు, కె.రాధాక్రిష్ణ, ఎన్‌డి రవి, ఉదయ్, టిడిపి నాయకులు రాంశెట్టి సుబ్బరామయ్య పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో... జిల్లా అధ్యక్షులు పి.మునిరామయ్య, నగర అధ్యక్షులు వి.బాలాజీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. భారత రాజ్యాంగాన్ని బిజెపి పాలకులు మనువాద రాజ్యాంగంగా మారుస్తున్నారని విమర్శించారు. దళిత గిరిజన బలహీన వర్గాలకు రక్షణ లేకుండా పోతుందని, వీరి హక్కులను కాల రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు శాశ్వతంగా చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు.

అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రతిజ్ఞ, నిరసనలు

పుత్తూరులో... సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, సిపిఎం జిల్లా నాయకులు ఆర్.వెంకటేష్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మహేష్, సెల్వరాజు ఆచారి, గోపి, కృష్ణారెడ్డి, బాషా, మోసెస్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో... సిపిఎం నియోజకవర్గ పర్యవేక్షకులు అంగేరి పుల్లయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వాన్ని విమర్శించే వారిని అణగదొక్కడం, ప్రజాపోరాటాలపై ఉక్కుపాదం మోపడానికి తీసుకొచ్చిన జీవో నంబర్ 1ని ఉపసంహరించుకునేంత వరకూ పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. గంధం మణి, గురవయ్య, కుప్పమ్మ, కోటయ్య, కుమార, వెలివేంద్రం, అన్వర్‌బాష, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

సూళ్లూరుపేట : సిపిఎం, సిఐటియు, సిపిఐ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. పద్మనాభయ్య మాట్లాడుతూ జీవో నంబర్ 1 రద్దు చేసేంత వరకూ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సుంకర అల్లేయ, సిహెచ్ సుధాకర్‌రావు, మనోహరం, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కెవిబిపురం : రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపైన ఉందని మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు అన్నారు. రాజేశ్వరి, శంకరయ్య పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో..

గూడూరులో...

పస్తులతో మున్సిపల్ కార్మికులు బిక్షాటన

ప్రజాశక్తి - గూడూరు

గత రెండు నెలలుగా మున్సిపల్ కమిషనర్ జీతాలివ్వకపోవడం వల్ల పండగ పూటా పస్తులతోనే బతుకుతున్నామని, గణతంత్ర దినోత్సవం రోజున బిక్షాటన చేసి తాము నిరసన తెలుపుతున్నామని మున్సిపల్ కార్మికులు వాపోయారు. మాయాబజార్‌లోని సిఐటియు కార్యాలయం నుంచి ప్రదర్శనతో బయల్దేరి వివేకానందరోడ్డు, ముత్యాలపేట చేరుకుని టవర్‌క్లాక్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించారు. జీవో నంబర్ 1 రద్దు చేయాలని. లేకపోతే పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రమాణం చేశారు. ఆస్పత్రి రోడ్డు మీదుగా బిక్షాటన చేసుకుంటూ గాంధీ బొమ్మ సెంటర్‌కు చేరుకుని వినతిపత్రం ఇచ్చారు. రెండు నెలలుగా జీతాల్లేవని, ఏడుగురికి పది నెలల జీతాలు పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. మాస్కులు, సబ్బులు, నూనెలు, బట్టలు ఇవ్వకపోయినా చెత్తను చేతులతో ఎత్తిపోస్తున్నామన్నారు. డిసెంబర్ నెల జీతం ఇవ్వని కారణంగా పండగకు పిల్లలకు బట్టలు కూడా కొనివ్వలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగి శివకుమార్, బి.గోపి, బివి రమణయ్య, అడపాల ప్రసాద్, ముత్యాలయ్య, సురేష్, డి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు తిరుపతి రానున్న 'ప్రత్యేక హోదా' యాత్ర

ప్రజాశక్తి - క్యాంపస్

ప్రత్యేక హోదా విభజన హామీల సాధనకై శుక్రవారం జరిగే యాత్రను జయప్రదం చేయాలని విద్యార్థి, యువజన సంఘాలు గురువారం పిలుపునిచ్చాయి. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వివిధ విద్యార్థి, యువజన సంఘాల నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక తరగతి హెూదా, విభజన హామీలైన వెనుకబడిన ప్రాంతాల అభివద్ధికి కి నిధులు, కడప ఉక్కు కర్మాగారం, కేంద్రీయ విద్యాసంస్థలైన గిరిజన విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఐఐటి, ఎన్ ఐటి లాంటి విద్యాసంస్థల నిర్మాణానికి నిధుల కేటాయింపు, రామాయపట్నం పోర్ట్, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని, రాజధాని నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని, విభజన హామీలన్ని నెరవేర్చాలని డిమాండ్స్ తో చేపట్టిన యాత్ర 27వ తేదీ శుక్రవారం తిరుపతి వస్తున్న సందర్భంగా శ్రీనివాస ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి, కార్యదర్శి మాధవ కష్ణ, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్, కార్యదర్శి బండి చలపతి, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, ఎన్ఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు నగేష్, పిడిఎస్ యూ కన్వీనర్ ఆదిశేషు, పిడిఎస్ఓ కన్వీనర్ ఆర్. ఆశ, ఎస్ఎఫ్ఐ నాయకులు అక్బర్, ఉరుకుందు, శివ, పవిత్ర, ఎఐఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్ తదితరులు ఉన్నారు.


నారాయణవనంలో..

పుత్తూరు మున్సిపల్ కార్యాలయంలో..


ఓజిలిలో విద్యార్థులకు అన్నదానం

బీఎన్‌కండ్రిగలో..

పిచ్చాటూరు మండలంలో..

శ్రీకాళహస్తిలో..

క్యాంపస్..

శ్రీకాళహస్తిలో..

తిరుపతిలో..

దొరవారిసత్రంలో..

నాయుడుపేటలో...

గూడూరులో..

కోటలో..

తిరుపతి స్విమ్స్‌లో..

బాలాయపల్లిలో..

తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో..

ఘనంగా గణతంత్ర దినోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి–కరకంబాడి మార్గంలోని శ్రీరామా కళాశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి పాల్గొన్నారు. అలాగే తిరుపతి పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ అరుల్ అరసు ఆధ్వర్యంలో జీవకోన షెకీనా ప్రార్థనా చర్చి ప్రాంగణంలో జాతీయ జండా ఎగురవేసి గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పిచ్చాటూరు: నారాయణవనం ఎంపీడీవో కార్యాలయంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పిచ్చాటూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

శ్రీకాళహస్తి: స్థానిక కోర్టు ఆవరణలో శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి జెండా ఆవిష్కరణ చేశారు. ఆలయ పరిపాలన భవనం వద్ద ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈవో సాగర్ బాబు జెండాను ఎగరవేశారు. సబ్ జైలులో జైలు అధికారి శ్రీకాంత్ పతాకావిష్కరణ చేశారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కామేష్ జెండా ఎగుర వేశారు. గౌరవ అధ్యక్షుడు వీసీ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్: నేటి బాలలే రేపటి భారత దేశపు వెలుగు దివ్వెలని విద్యార్థులు భారతదేశపు అపూర్వ శక్తి అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రీసెర్చ్ డీన్ ఆచార్య ఎస్. విజయభాస్కరరావు అన్నారు. శ్రీనివాస మంగాపురంలోని బాలికల క్యాంపస్ పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రిన్సిపల్ తులసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేశారు.

పెళ్లకూరు: స్థానిక ఎంపీడీవో, రక్షణ నిలయం, రెవెన్యూ కార్యాలయాలలో గురువారం జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పొలంరెడ్డి శేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ ప్రిష్కిల్ల పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి రూరల్: ఎం.ఎం.సి కండ్రిగ గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు ఆధ్వర్యంలో జరిగాయి.

దొరవాసత్రం: దొరవారిసత్రం మండలంలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగరవేశారు.

వరదయ్యపాళెం: 75వ గణతంత్ర దినోత్సవాన్ని తహాశీల్దారు కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తహాశీల్దారు చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్, మండల పరిషత్తు కార్యాలయాల వద్ద జెండా వందనం చేశారు.

రేణిగుంట: రేణిగుంటలోని రెయిన్బో పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. 200 అడుగుల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ నిర్వహించారు. రెయిన్బో విద్యాసంస్థల అధినేత అతావుల్లా ఖాన్, సీఐ సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ షాహిరా భాను జెండా ఆవిష్కరణ చేశారు. ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్‌రాజు వెదల్ల చెరువు ఎస్‌టీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు.

పుత్తూరు టౌన్: పుత్తూరు మున్సిపాలిటీ కార్యాలయం, ఎంపీడీవో, ఎంఈవో, తహాశీల్దారు కార్యాలయాలు, పలు విద్యాసంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎంఎన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ హరి తదితరులు పాల్గొన్నారు.

ఓజిలి : మండల కేంద్రంలోని తహాశీల్దారు లాజరస్ , ఎంపీడీవో రజనీకాంత్ , ఎస్ఐ ఆదిలక్ష్మి , ఈవోపీఆర్డీ సిరాజ్ , ఎంఈవో శైలజ ఆధ్వర్యంలో వారి వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లు: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో గురువారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహాశీల్దారు హనుమాన్ నాయక్, ఎంపీడీవో దేవేంద్రబాబు, ఎంఈవో సత్యనారాయణ, సీఐ తులసీరామ్, ఎస్సై ప్రకాష్‌కుమార్ వారివారి కార్యాలయాల్లో జెండా వందనం చేపట్టారు.

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పాఠశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో త్రివిక్రమ్, ఎస్సై మంజునాథరెడ్డి, తహాశీల్దారు చంద్రశేఖర్‌నాయుడు జెండా వందనం చేశారు.

గూడూరు రూరల్: గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శివలలిత నాట్య కళా క్షేత్రం, సంస్కృతి సమ్మేళనం ఆధ్వర్యంలో భరత నాట్యంలో శిక్షణ పొందిన చిన్నారులకు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్, ఆర్డీవో కిరణ్, సీఐ దశరథరామారావుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందించారు.

నాయుడుపేట: నాయుడుపేటలో పలు కార్యాలయాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు అందించారు. శ్రీకాళహస్తి రూరల్: స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈవోపీఆర్డీ సురేంద్రనాథ్, ఎంపీపీ పాల్గొన్నారు.

క్యాంపస్: తిరుపతిలోని విశ్వం విద్యా సంస్థలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి జాతీయ పతాకం ఎగురవేశారు. తుమ్మలగుంట నలందనగర్‌లోని సాయిసుధా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బాలాయపల్లి: బాలాయపల్లిలో గురువారం ఎంపీపీ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

తిరుపతిలో...

మహిళా విశ్వవిద్యాలయంలో..

ఉత్తములకు అవార్డుల ప్రదానం

అవార్డు అందుకుంటున్న రేణిగుంట డీఎస్పీ | అవార్డు అందుకుంటున్న పుత్తూరు మున్సిపల్ కమిషనర్ | శ్రీకాళహస్తి ఎంపీడీవో | ఇందిరమ్మ (పుత్తూరు ఎంపీడీవో) | ఏఎస్సై దస్తగిరి | ఎంఈవో (బీఎన్‌కండ్రిగ) | రామయ్య వార్డెన్ బీఎన్‌కండ్రిగ

ఉత్తమ డీఎంఅండ్‌బిహెచ్‌వో అవార్డు డాక్టర్ శ్రీహరి | ప్రతాప్‌రెడ్డి (ఏపీఐఐసీ) | వి.శేఖర్ (డీఈవో) | డీఆర్‌వో శ్రీనివాసరావు | లక్ష్మీ (తుడా సెక్రటరీ) | నీటియాజమాన్యం | ఆర్డీవో | స్విమ్స్ డైరెక్టర్

జానీబాషా (అర్బన్ తహాశీల్దారు)

దఫేదారు రాజేష్‌బాబు

అవార్డు అందుకుంటున్న నాగేశ్వరరావు | జగదీష్‌రెడ్డి | అవార్డులు అందుకున్న టీటీడీ దేవస్థానం అధికారులు | శశారి | శేషారెడ్డి


అవార్డు అందుకుంటున్న లోకనాథరెడ్డి | శ్రీనివాసులురెడ్డి | ప్రసాద్, ఇంజనీరు | నాగేంద్రప్రసాద్ | పరమేష్ | నాగలక్ష్మి | బాలారెడ్డి

బెల్ట్ షాపులపై ఉక్కు పాదం

ప్రజాశక్తి-పెళ్లకూరు

పెళ్లకూరు మండలంలో గురువారం నాయుడుపేట సెబ్ ఆర్ .యు.వి ఎస్. ప్రసాద్ సిబ్బందితో కలిసి రిపబ్లిక్ డే సందర్భంగా దాడులు నిర్వహించారు. పెళ్ళకూరు మండలంలోని చెంబేడు గ్రామానికి చెందిన మూర్తిటీ.వీరరాఘయ్య ఇంట్లో, రాజుపాలెం గ్రామానికి చెందిన పల్నాటి. తులసీరాం ప్రసాద్ ఇంటి వద్ద మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దాడుల్లో తిరుమల రావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు ,రమణయ్య ,బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-పెళ్లకూరు

పెళ్లకూరు గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా స్థానిక తహాశీల్దారు జయజయరావు పాల్గొన్నారు. చాగణం లలితమ్మ, భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్టు సీఈవో సీతారామయ్య మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో ట్రస్ట్ కూడా భాగం అయినందుకు సంతోషంగా ఉన్నామన్నారు. జడ్పిటిసి సన్నం ప్రిస్కిల్ల, వైస్ ఎంపీపీ సుధారాణి, విగ్రహ దాత బైనా చంద్రశేఖర్ రెడ్డి, ఆర్థిక సహాయ దాత బైన మల్లికార్జునరెడ్డి,భవన నిర్మాణ దాత యాగాని జాకబ్,తుమ్మూరు వెంకటయ్య, రమణయ్య, ఏఎస్ఐ పాండు, పున్నబాక పోలయ్య, పెళ్లకూరు అంబేద్కర్ యూత్ పాల్గొన్నారు.

మహిళలకు హెచ్‌పీ గ్యాస్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి - ఓజిలి : ఓజిలి సచివాలయంలో సర్పంచ్ అద్దూరు గోవిందయ్య ఆధ్వర్యంలో హెచ్ పి ఎల్ పిజి గ్యాస్ వినియోగంపై మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డి సిరాజ్ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసన్న ,వాలంటీర్లు కు వంట గ్యాస్ పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు,గ్యాస్ సిబ్బంది హరి, వేణు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం స్వాధీనం

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: అక్రమంగా ఎర్రచందనం రవాణా చేస్తున్న స్థావరాలపై ఫారెస్ట్ అధికారులకు అందిన రహస్య సమాచారం మేరకు దాడి చేసి రూ.15 లక్షల విలువ చేసే ఎర్రచందనం స్వాధీనం చేసుకున్నట్లు అటవీశాఖ క్షేత్ర అధికారి ఎం. దత్తాత్రేయ గురువారం విలేకరులకు తెలిపారు. తలకోన సౌత్ బీట్ లో గల చింతగుంట పంచాయతీ పసుపులేటివారిపల్లి గ్రామ సమీపంలో అక్రమంగా రవాణా చేయుటకు సిద్ధంగా ఉంచిన ఎర్రచందనం బుధవారం రాత్రి 11.30 గంటలకు స్మగ్లర్లు వాహనంలో లోడింగ్ చేస్తుండగా అటవీ శాఖ అధికారులు దాడి చేయగా స్మగ్లర్లు కొయ్యలు పడేసి పొదల్లోకి పారిపోయారని అధికారులు తెలిపారు. దాడిలో ఎఫ్ ఎస్ఓ లు సలావుద్దీన్ ,ప్రదీప్ కుమార్,ఎఫ్ బి ఓ లు,నిఖిల్,రాజేష్, ప్రదీప్ చాంద్,సురేష్, సదాశివ, మరియు బేస్ క్యాంప్ సిబ్బంది ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

అనాథలకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి రేణిగుంట: ఇటీవల ఆకస్మిక మరణం చెందిన టీచర్ కొత్తపల్లి ఆనందరావు జ్ఞాపకార్థం రేణిగుంట అభయ క్షేత్రంలో గురువారం అనాథలకు రూ.లక్ష విలువ చేసే దుస్తులు, పుస్తకాలు ఇతర వస్తువులు పంపిణీ చేశారు. కొత్తపల్లి ఆనందరావు తండ్రి కళాకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి మునిరత్నం, చిన్నాన్న కొత్తపల్లి శంకరయ్య సోదరులు బాపూజీ, హేమంత్ తదితర కుటుంబ సభ్యులు ఆనందరావు ఆత్మ శాంతి కోరుతూ నివాళులు అర్పించారు. అభయ క్షేత్రం నిర్వాహకురాలు తస్లీమా తదితరులు పాల్గొన్నారు.

బస్‌స్టేషన్ లో శ్రీజ డెయిరీ పార్లర్ ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నాణ్యమైన పాల ఉత్పత్తులను వినియోగదారులకు అందించాలనే లక్ష్యంతో లక్షా 20 వేల మంది గ్రామీణ మహిళా సభ్యులు గల మహిళా పాల ఉత్పత్తిదారుల సంస్థ ' శ్రీజ ' గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి శ్రీనివాస బస్ స్టేషన్ లో గురువారం శ్రీజ డెయిరీ పార్లర్ ను శ్రీజ మార్కెటింగ్ హెడ్ కె.రామమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామమూర్తి మాట్లాడుతూ తిరుపతి కేంద్రంగా నాణ్యమైన పాల ఉత్పత్తులను వినియోగదారులకు అందిస్తున్నామని, తిరుపతికి వచ్చే భక్తులకు, ప్రయాణికులకు కల్తీలేని స్వచ్ఛమైన మజ్జిగ, లస్సీ, ఫ్లేవర్డ్ మిల్క్, యోఘర్ట్, నెయ్యి మొదలైన ఉత్పత్తులను అందించడానికి ఈ నూతన శ్రీజ డైయిరీ పార్లర్ ను ప్రారంభించామన్నారు. త్వరలో ఇతర బస్ స్టేషన్లలో శ్రీజ డైయిరీ పార్లర్ లను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీజ ప్రొడక్ట్స్ మేనేజర్ భూషణ్ కుమార్, శివతేజ, చక్రధర్, పార్లర్ యజమాని జేసీ నాయుడు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ప్రార్థనలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: గేట్ పుత్తూరు తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు గేట్ పుత్తూరు ఖాదర్ వలీ దర్గా వద్ద భక్తి శ్రద్ధలతో గురువారం ప్రార్థనలు చేశారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీఅత్యధిక మెజారిటీతో గెలుస్తుందని.. పార్టీ గెలుపుతోనే ముస్లింలకు న్యాయం చేకూరుతుందన్నారు. 2024లో గాలి భానుప్రకాష్ అత్యధిక మెజారిటీతో గెలవాలని కోరుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీసెల్ ఖాజాపీర్, చిత్తూరు పార్లమెంటరీ అధికార ప్రతినిధి మహమ్మద్ నబీ, నగరి నియోజకవర్గ అధ్యక్షులు రఫీ మహమ్మద్, పుత్తూరు పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నగరి నియోజకవర్గ తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ యస్ హమీద్ బాషా, శబ్బర్, శంషు, యాక్బల్, సలీమ్, ఖాళీల్, తురబ్, వసీమ్, షకీల్, నాజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో ఇంటర్నెట్ కష్టాలు ..?

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత వారం రోజులుగా వర్సిటీలో ఇంటర్నెట్ కష్టాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయని విద్యార్థి సంఘాల నేతలు, ఆచార్యులు, పరిశోధకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి నెలలో వర్సిటీని నాక్ ఉన్నత కమిటీ సందర్శించిన నేపథ్యంలో పరిశోధకులు, ఆచార్యులు నాక్ కమిటీకి సంబంధించి పనులను సన్నద్ధం చేయాలంటే ఇంటర్నెట్ తప్పనిసరి. అయితే ఇంటర్నెట్ ఇన్చార్జిగా ఉన్నటువంటి వ్యక్తి ఆచార్యులకు, పరిశోధకుల యొక్క విన్నపాలను సరిగా పట్టించుకోలేదని ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు ఇంటర్నెట్ సమస్యను గుర్తించి సకాలంలో పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో నాక్ కమిటీ కి అందించే పనులను పూర్తి చేయాలంటే సకాలంలో పూర్తి చేయాలంటే కష్టతరమవుతుందని నిర్మొహమాటంగా వెల్లడించారు. ఉపకులపతి ఆచార్య కే. రాజారెడ్డిని చరవాణిలో సంప్రదించగా సమస్యను గుర్తించి పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని పత్రికా ముఖంగా వెల్లడించారు.